


# నవభూమి

## తెలంగాణ అనుబంధం

18 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


### వ్యవసాయ శాఖ ఎగ్జిబిషన్‌కు

# ప్రచారం లభించలేదా!

**❑ మంత్రి తుమ్మల అసంతృప్తి**

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** వ్యవసాయ శాఖ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కు తగినంత ప్రచారం కల్పించలేకపోయిందా? లేదా మీడియా అనుకున్న స్థాయిలో కార్యక్రమానికి కవరేజ్ ఇవ్వలేదా? ఏదేమైనా కానీ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంలో కాస్త అసహనంగా ఉన్నారని ఆయన మాటలను బట్టి అర్థం అవుతోంది. ఆయన ప్రకాశం స్టేడియంలో మంగళవారం కొద్దిసేపు మీడియాతో మాట్లాడిన సందర్భంలో మీరు ఈ కార్యక్రమానికి తక్కువ ప్రచారం ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ నవ్వుతూనే అన్నారు. దీంతో అక్కడున్న కొందరు మీడియా ప్రతినిధులు మీడియాని కూడా పట్టించుకోవాలిగా అనటం కొసమెరుపు. దీంతో మంత్రి నవ్వి వదిలేశారు. అయితే మంత్రి కవరేజ్ విషయంలో చేసిన వ్యాఖ్యలు మీడియా గురించా, లేక



అధికారులు ఈ విషయంలో తగిన శ్రద్ధ వహించలేదని, వారు విఫలం అయ్యారని చెప్పకనే చెప్పారా అన్నది మాత్రం తేలలేదు. కాగా గతంలో కూడా మంత్రి సుజాతనగర్ ప్రాంతంలో తన పర్యటనలో మీడియా వాళు ్ళ కనిపించకపోవడంతో ఎవరికీ చెప్పలేదా అంటూ మంత్రి అక్కడున్న ఉద్యాన అధికారి మరియన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎగ్జిబిషన్ కవరేజ్ పై ఈ వ్యాఖ్యలు చేశారు.

# విద్యార్థిని పట్ల టీచర్ అసభ్య ప్రవర్తన

**❑ సస్పెండ్ చేసిన డీఈవో**

**ములకలపల్లి సెప్టెంబర్ 17 నవభూమి:** ములకలపల్లి మండలములో మూకమామిడి పంచాయితీ గుట్టగూడెం ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించాడని విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయుని నిలదీయడం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినీలు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు వారి తల్లిదండ్రులు సదురు ఉపాధ్యాయుడిని నిలదీశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేశారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి కి



విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఘటన జరిగిన ముకామామిడి గుట్టగూడెం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. డీఈవో వెంకటేశ్వరచారి ఆ ఉపాధ్యాయుడుని సస్పెండ్ చేశారు.

### మంత్రి ఆయిల్ పామ్ గెల

# బరువు 60 కిలోలు

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వ్యవసాయం పై ఎంత మక్కువో అందరికి తెలిసిందే. ఆయన వ్యవసాయం లో నిత్య అన్వేషి, కొత్త పంటలు తనుండే ప్రాంతం స్వగ్రామం గండుగులపల్లి లో పరిచయం చేయటం, పండించటం అలవాటు. ఉమ్మడి జిల్లాలో తుమ్మల చొరవతో ఆయిల్ పామ్ సాగులో కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. మంత్రి ఆయిల్ పామ్ తోటలో పండిన ఆయిల్ పామ్ గెల అత్యధికంగా 60 కిలోల బరువు ఉంది. ఈ గెలను ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు



చేసిన వ్యవసాయ ఎగ్జిబిషన్ లో మంగళవారం ప్రదర్శించారు

### స్కూల్ పిల్లల ఆటోను

# ఢీకొట్టిన కారు

- ❑ కారు ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థి ఈశ్వర్ మృతి..
- ❑ ఆటోడ్రైవర్‌తో సహా మిగతా విద్యార్థులకు గాయాలు..డ్రైవరు పరిస్థితి విషమం
- ❑ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స







**ములకలపల్లి /పాల్వంచ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** పాఠశాలలో చదువు ముగించుకొని కొని, సంతోషంగా ఆ విద్యార్థులు ఇళ్ళకు వెళుతున్నారు. మరి కొద్ది సేపైతే వాళ్లంతా తమ తమ ఇండ్లకు చేరుకొని తల్లి తండ్రులతో గడిపే వారు, కానీ ఇంతలో ఓ కారు, ప్రమాద రూపంలో వచ్చి విద్యార్థులున్న ఆటో ను ఢీ కొనటంతో వాళ్ళంతా చెల్లచెదురైయ్యారు. అందులో ఓ విద్యార్థి విగత జీవిగా మారగా మిగతా విద్యార్థులు గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు స్థానికుల కధనం మేరకు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెం గ్రామానికి చెందిన కొంత మంది విద్యార్థులు రోజు లాగే మంగళవారం కూడా బడికి వెళ్లారు. పాఠశాల ముగించుకొని, తిరిగి విద్యార్థులు పూసగూడెం వెళ్తున్న స్కూల్ పిల్లలున్న



ఆటోను, సీతారాంపురం గ్రామ శివారులో ఉన్న కల్వర్ట్ వద్ద ములకలపల్లి వైపు నుండి పాల్వంచకు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ తో సహా ఐదుగురు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొంతమంది స్థానికులు వెంటనే 108 కు సమాచారం ఇవ్వాగా, వారిని పాల్వంచ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించగా, చికిత్స పొందుతూ పూసగూడెం పంచాయతీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న రచ్చ ఉపేందర్ కుమారుడు ఈశ్వర్ (12) చనిపోయాడు. ఆటో డ్రైవర్ తో పాటు మిగతా పిల్లల ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజా సంక్షేమం.. సమగ్రాభివృద్ధే ధ్యేయం

**కొత్తగూడెం-నవభూమి:** ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలపై తమకున్న అంకితభావాన్ని చాటుకున్నామని చెప్పారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో తెలంగాణ 'ప్రజాపాలన దినోత్సవం' మంగళవారం ఘనంగా జరిగింది. వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. నాటి తెలంగాణ, హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమై 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజాపాలన' వేడుకలు జరుపుకొంటున్నామని తెలిపారు. స్వీయ అస్తిత్వం కోసం ఆరు దశాబ్దాలు ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరినట్లు ఆయన చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఉద్యోగ-ఉపాధి కల్పన, సంక్షేమ రంగాలు దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు రూ.10 లక్షలకు పెంపు, రైతు రుణమాఫీ, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు ప్రజాదరణ లభిస్తున్నట్లు తెలిపారు. 'ప్రజాపాలన' పేరుతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామన్నారు. పారదర్శక పాలనలో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్తు రంగాలపై శ్వేతపత్రం విడుదల చేశామని తెలిపారు.

**మహిళల అభ్యున్నతికి పెద్దపీట**

మహాలక్ష్మి పథకంతో తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్ర నలుమూలలా ఉచితంగా ప్రయాణిస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు. జిల్లాలోనూ ఇప్పటివరకు 1.38 కోట్ల జీరో టికెట్లు అందించామని వెల్లడించారు. మహిళలకు 71.92 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రోగులకు ఈ ఏడాది జనవరి నుంచి 2,277 మందికి రూ.7.90 కోట్ల వైద్య సహాయం అందినట్లు చెప్పారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 57,983 మందికి రూ.415.27 కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయకుని ఏర్పాటు







**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి** పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్య నియంత్రణ కోసం బాల్ రెడ్డి గూడెం గ్రామస్తులు మట్టి వినాయకుని ప్రతిష్టించి 12 రోజులపాటు ప్రత్యేక పూజలు నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు చేస్తూ మండలంలోని ఆదర్శంగా నిలిచారు మోమిన్ పేట మండలం బాల్ రెడ్డి గూడెం గ్రామంలో మట్టి వినాయక విగ్రహం ప్రతిష్టించడం ఇదే మొదటిసారి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసికట్టుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం భాజా భజంత్రీలతో భజన కీర్తనలతో కోలాటాల ఆట పోటీలతో ఊరేగింపు నిర్వహించి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## పండ్లు పంపిణి చేసిన బీజేపీ నాయకులు



**చొప్పదండి,సెప్టెంబర్17(నవభూమి):** భారత ప్రధాని నరేంద్రమోదీ 74 వ జన్మదినం సందర్భంగా గోపాలరావుపెట్ బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుండి గోపాలరావుపెట్ ప్రభుత్వ ఆసుపత్రిలోమంగళవారం పండ్లు పంపిణీ చేశారు. మోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో చేసుకోవాలని వారు కోరుకున్నారు. ఆసుపత్రి వైద్యురాలు గ్రీష్మనియా,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,మండల ఉపాధ్యక్షులు కళ్లెం శివ,యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, ఎగుర్ల రవి,ఎగోళపు అనిల్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

■ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు





**కాటారం,సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం – స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ 2024' కార్యక్రమాన్ని తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం నుంచి నిర్వహిస్తున్నామన్నారు.సెప్టెంబర్ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ ఈ కార్యక్రమాలు జరగనున్నాయి అని తెలిపారు.స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ తోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపు దిద్దు కుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నామన్నారు.మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ గాంధీ మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ దివస్ ను చేస్తున్నాము అని తెలిపారు.ప్రధాన కార్య క్రమాలివే అని పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి పల్లెల్లో 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధాన కూడళ్లు, ప్రజోపయోగ స్థలాలు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల్లో చెత్త, మురుగు తొలగిస్తారు.స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రజల శ్రమ దానంతో పారిశుద్ధ్య పనులు చేపడతారు. కార్యక్రమంలో కంపోస్ట్ షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేయాలి.చెత్త నుంచి ప్లాస్టిక్, గాజు,ఇతర వస్తువులు వేరుచేయాలిన్నారు.మిగిలిన తడిచెత్త వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చాలి.అక్టోబర్ 2న చివరి రోజు గ్రామ సభల్లో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక తీర్మానాలు చేయాలి.వస్త్ర సంచులు వినియోగించేలా అవగాహన కార్య క్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతా ప్రాధాన్యంపై విద్యాలయాల్లో క్విజ్ పోటీల నిర్వహణ, విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి.పరిసరాల పరి శుభ్రతను కాపాడుకోవడం,మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం,స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవడమే..ప్రతిజ్ఞ చేయాలనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే అవకాశం 'స్వచ్ఛభారత్' దివస్ ద్వారా కలుగుతుంది.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,కారోబర్ దోమల శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చరిత్రను వక్రీకరిస్తే ప్రజలే బిజెపికి బుద్ధి చెప్తారు

■ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లి








**వీపనగండ్ల సెప్టెంబర్ 18 నవభూమి–** సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటుకై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ,,నాడు భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దొరలు,భూ స్వాములకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాల చరిత్రను బీజేపీ వక్రీ కరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లీం, హిందు వులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కమ్యూనిస్టుల సారథ్యంలో సాగిన ఈ మహోన్నత పోరాటంలో ఎందరో అమరుల య్యారని తెలిపారు. తెలంగాణరైతాంగ పోరాటం దేశంలో భూసంస్కరణలకు దారిచూపిందన్నారు.సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బర్ మాట్లాడుతూ,, వీర తెలంగాణ పోరాట స్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టుల అండతో ప్రజలు అనేక ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. ఎప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యలపై గళమెత్తి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఎం అని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు,మేకల ఆంజనేయులు,జి. ఎస్ గోపికెసిఆర్ నాయకులు తుంకుంట భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, ఎం.కృష్ణయ్య,మహబూబ్ పాషా,బాల్య నాయక్,రమేష్,అజయ్ సిపిఎం పార్టీ నాయకులు మురళీ ఈశ్వర్, సి హెచ్ వెంకటయ్య,ఆశన్న, వేంకటేశ్వర్ గౌడ్ ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.బి

# దేవుడి గుట్ట తండాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** మండల పరిధిలోని దేవుని బిడ్డ తండాలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని మాజీ సర్పంచ్ రాములు నాయక్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధికి మహాత్మా గాంధీ కలలుగన్న కలలని నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రమించాలని కోరారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచి దేశానికి సేవ చేయాలని అన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, గ్రామా పెద్దలు టిక్యా నాయక్, శంకర్ నాయక్, బాబు నాయక్, వెంకట్ నాయక్, రామ చంద్రనాయక్, కిషన్ నాయక్, చంద్ర నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పేరిట దోచుకుతున్న బీఆర్ఎస్..!

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి , తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సంబరాలు



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** నిజాం పాలనలో రజాకారుల ఆకృత్యాలకు నుంచి కెసిఆర్ పాలన ఉండేదని, బీఆర్ఎస్ ను గద్దె దించడంతోనే తెలంగాణలో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని బాలానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళు బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమం, పాలన పేరిట దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. రజాకారుల హింస, ఆకృత్యాలను మించి తలపించేలా కేసిఆర్ గత ప్రభుత్వ పాలన కొనసాగిందని కొనసాగిందని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. తెలంగాణకు స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను మలిచిందని అన్నారు. తెలంగాణకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం వివక్ష ఎదుర్కొందని గుర్తు చేశారు. నిజం పాలన కన్నా ఘోరంగా కెసిఆర్ కుటుంబ పాలన ఉండేదని విమర్శించారు. తెలంగాణ సెంటిమెంటును అడ్డంగా పెట్టుకుని కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రజలకు కేసిఆర్ కుటుంబ పాలన నుండి విముక్తి కల్పించారని అన్నారు. ఏ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ధైర్యంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా మలిచారని అధికారికంగా ఈ కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని వెంకట్ రెడ్డి అన్నారు.

# ఉచిత సివిల్స్ శిక్షణ

**పాల్వంచ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం వివరాలకు 8520860785 కు సంప్రదించాలని కోరారు.

## మణికొండ పీవియస్ అకాడమీ ఆధ్వర్యంలో

# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- ■ రూ. 4.21 లక్షలు ధర పలికిన పివిఎస్ అకాడమీ వారి గణపతి లడ్డు



**హైదరాబాద్ 17 సెప్టెంబర్ (నవభూమి):** మణికొండ అల్కాపురి సర్కిల్ పీవీఎస్ అకాడమీ అసోసియేషన్ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు , సాంస్కృతిక కార్యక్రమాలు ఇంకా అన్నదానాలు నిర్వహించమని కమిటీ సభ్యులు చేసిన తీర్మానాన్ని అమలు చేశారు. గణపతి నిమజ్జన కార్యక్రమం కూడా ఎంతో అట్టహాసంగా కన్నుల పండువగాజరిగింది. పివిఎస్ అకాడమీ అసోసియేషన్ సభ్యులు , ఇందులో భాగంగా లడ్డు వేలం పాటలో లడ్డు ఊహించని విదంగా రూ 4 .21 లక్షలకు పలికింది , లడ్డు ని అల్కాపురి కాలనీ కి చెందిన "శ్రీ పంచముఖి వెజిటల్స్ కి చెందిన టి. సాయిరాం అండ్ బ్రదర్స్ దక్కించుకున్నారు . లడ్డు దక్కడం చాల ఆనందంగా ఉందని . గణపతి ఆశీస్సులు నాకు ఉండడం వల్లనే ఎంత పోటీ ఉన్న లడ్డు నాకు నాకు దక్కిందని సంతోషం వ్యక్తం చేసారు. ముందుగా ప్రాంతీయ నృతుల్లో ఘనా పాఠీలు ఆకట్టుకున్నారు. అయినా వివిఎస్ కమిటీ సభ్యులు కూడా చాల సంతోషం వ్యక్తం చేసారు , ప్రతిసారి ఇలాగే గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని, మున్ముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు .

# పేద ప్రజలను చంపితే విముక్తి ఎలా అవుతుంది

- ■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** తెలంగాణ ప్రాంతంలో భూములు సాధించుకొని హక్కుల అనుభవిస్తున్న ప్రజలను భారత సైన్యం, రజాకార్లు కలిసి చంపిన సెప్టెంబర్ 17 విముక్తి ఎలా అవుతుంద అని లిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాబంద మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలి ప్రశ్నించారు.సెప్టెంబర్ 17 విద్రోహ దినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహబూబాబాద్ లోని కోర్టు ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 4000 మంది ప్రజలు చనిపోయి,పది లక్షల ఎకరాల భూములు మళ్ళీ భూస్వాముల పరమై పారిపోయిన పెతందారులు గ్రామాలలో ప్రజలపై జులూమ్స్ చేయటానికి పటేల్ సైన్యాలు, నైజాం చక్రవర్తి లు చేసుకున్నా రహస్య చీకటి ఒప్పందమే సెప్టెంబర్ 17 అని ఆయన అన్నారు. అ పోరాతాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటంగా బిజెపి ఆర్ఎస్ఎస్ చేక్తులు చేస్తున్న అబద్ధపు ప్రచార తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రాంతంలో పేద ప్రజలను అణచివేస్తూ వెట్టిచాకిరితో బాంచన్ దొర అంటున్న భూస్వాములు,దేశముహుక్ లకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటం తో పేదలకు స్వేచ్ఛలో అందించి%శీ%న గొప్ప తెలంగాణ రైతాంగ సాయుధ సమరం అని అన్నారు. ఆ పోరాటాన్ని వక్రీకరణలను మాని పాఠ్యాంశాలలో చేర్చి వాటిని నేటి రేపటి తరానికి అందించాలని అన్నారు. ప్రజా పోరాటాలను నిర్బంధాల ద్వారా అణచివేసే బూర్జవా వర్గాల వైఖరితో కాకుండా బడుగు బలహీన వర్గాల పేదల వర్గ దృష్టితో తెలంగాణ సాయుధ పోరాటాన్ని పరిశీలించాలని అన్నారు. షేక్ బందగి,సోయాబుల్లాఖాన్, దొడ్డి కొమరయ్య ఇలా ఎందరో కులమతాలకతీతంగా దోపిడీ అచ్చివేతలపై పోరాడిన మహా సమరమే 1948 నుండి 51 వరకు సాగిందని అన్నారు.నేడు పెట్టుబడిదారీ భూస్వాములు కార్పొరేట్ వ్యవసాయం పేరుతో మన పంటలను ధ్వంసం చేస్తూ ఆహార సంక్షోభం వైపుగా మోడీ సర్కార్ మద్దతుతో చట్టాలను తీసుకొస్తున్నారని ఆరోపించారు. దేశంలో కోటానుకోట్ల మంది కార్మిక వర్గాలపై కనీస వేతనాలు అందక మరో రూపంలో వెట్టిచాకిరి అమలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ భౌల జాతి కంపెనీలకు లాభించే విధంగా మోడీ సర్కార్ తీసుకొస్తున్న విధానాలపై తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు చేయటంలో విఫలమైతుంది ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బూర్జువా వర్గాల ఆదేశాలను అమలు చేసే ప్రభుత్వాలే తప్ప పేదల కష్టాల గురించి పోరాడే తత్వం కేవలం కమ్యూనిస్టులకే ఉంటుందని రవి తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో లిసిపిఐ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం డివిజన్ నాయకులు ఉమ్మ గాని సత్యం జక్కుల యాకయ్య పైన్ల యాకయ్య తో పాటు కే సంపత్ పుల్లయ్య ప్రసాద్ వెంకన్నబీకు పాషా రాములులి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు....

# పచ్చదనాన్ని పెంపొందిద్దాం

- ■ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- ■ మొక్కలు నాటడం సామాజిక బాధ్యత
- ■ మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారం
- ■ ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో శ్రీ రాణి, ప్రిన్సిపాల్ విద్యాసాగర్



**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 17 :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఎంపీడీవో జి.రవీందర్, ఎం పి ఓ పి ప్రభాకర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ఏ. శ్రీ రాణి , కళాశాల ప్రిన్సిపాల్ బి. విద్యాసాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. వినోద్, పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసింహ, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మంగళవారం మొక్కలు నాటారు."నాటుదాం ఒక మొక్క- అమ్మ పేరు మీద" అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు వారు మొక్కలు నాటడం జరిగింది.అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం కట్ట సురేంద్రబాబు,టి ఏ భాస్కర్, ఎఫ్ ఏ ఏ. రమేష్ , కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం భాగస్వామ్యంతో మొక్కలు విరివిగా నాటడం జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవరంపల్లిలో వినాయక విగ్రహానికి పూజలు



**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి-** బాబు జగ్జీవన్ రామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవనం పల్లి గ్రామంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ప్రతినిత్యం అన్నదానం నిర్వహిస్తున్నారు దీంతోపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు భజనలు కీర్తనలు వినిపిస్తున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మొగులయ్య అరుణ్ అడివయ్యా ప్రసాద్ విజయ్ ఆశయ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లకు అడ్మిషన్లు



**చొప్పదండి ,సెప్టెంబర్ 17(నవభూమి):** ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్లో జరుగుతున్నాయని కరస్పాండెంట్ కె. దేవానంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అవకాశం కల్పించిందని అన్నారు. అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 30 అని, చదువుకునే వారికి సువర్ణ అవకాశం కల్పించబడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి,సెప్టెంబర్17(నవభూమి):** తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వంలోనే సుపరిపాలన అందిస్తున్నామని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగులను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం**

మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప పాల్గొన్నారు.



# చిత్తశుద్ధి లేని పాలకులు

# చరిత్రను చరిత్రగా చెప్పండి

- స్థూపాల్లో దాగి ఉన్న నాటి యోధుల చరిత్ర స్థూపాలు శిథిలావస్థలో ఉన్నాయి
- ఆ చరిత్ర జ్ఞాపకాలను ప్రజల పరచండి



**మద్దినేని గుట్టయ్య / మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం పాలెం నుండి భారత్ యూనియన్లో కలిసింది. అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన వారే పాలకు లు గా ఉంటారు కాబట్టి రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ పాలిటిక్స్ చేశాయి. చేస్తున్నాయి. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను రాష్ట్రంలో ఏర్పడిన పార్టీలు గానీ, నాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గానీ ప్రజలకు తెలియంజేయండానికి ముందుకు రాలేదు కారణం ముస్లిం ఓట్లు ఎక్కడ దూరం అవుతాయో అని భయం వలనే చరిత్రను దాచుకుంటూ వచ్చారు. కమ్యూనిస్టులు విప్లవ కార్లు మాత్రమే ప్రత్యేక 17 సెప్టెంబర్ ను జరిపారు. కమ్యూనిస్టులు విలీనం గా భావించగా విప్లకారులు మాత్రం విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలిపిన క్రమంలో ప్రభుత్వాలు వారిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అసలు సత్యాన్ని ప్రజలకు తెలియకుండా పాలకులు మభ్యపెడుతూ వచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటాన్ని 1948 ఆగస్టు 17న తెలంగాణ ప్రజలకు విమోచన జరిగిందని బిజెపి చెప్పడమే గాక అధికారికంగానే 2022లో హైదరాబాదులో జరపటం ప్రారంభించింది. అప్పటిదాకారాష్ట్రంలో ఉన్న పార్టీలు టిడిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ నోరు మెదపలేదు. బిజెపి ఎప్పుడైతే విమోచన దినోత్సవం అధికారికంగా చేయటం మొదలు పెట్టిందో అధికారంలో ఉన్న టిఆర్ఎస్కు వణుకు పుట్టింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదని విమర్శలు చేసిన కేసీఆర్ తాను అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా చేయటానికి వెనుకడుగు వేశాడు. ముస్లిం ఓట్లు ఎక్కడ పోతాయనే భయంతో తో దాని జోలికే పోలేదు. కానీ చరిత్ర ఆగదు కదా బిజెపి రూపంలో బయటపడ్డది. బిజెపి కూడా ఈ విమోచన కు పేరు పెట్టింది నిజాం రక్తసినుండి హిందువులు పోరాడి సాధించుకున్నారని భాష్యం చెప్పింది. ఏదేమైనాప్పటికీ అనివార్యంగా నాడు ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ సమైక్యత దినోత్సవం అని రాగం అందుకుంది. అప్పటిదాకా దూరంగా ఉన్న మజిలీస్ కూడా కెసిఆర్ దారిలోనే నడిచారు. కాంగ్రెస్ కూడా ఏనాడు తెలంగాణ సాయుధ పోరాటాన్ని గుర్తించలేదు దాని జోలికే పోలేదు మారిన రాజకీయ పరిణామాలతో కొత్తపల్లివి అందుకుంది ప్రజా పాలన దినోత్సవం జరపాలని పిలుపునిచ్చి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం అధికారికంగా నిర్వహించారు. కానీ నాటి సాయుధ పోరాట అమరుల గుర్తుగా ఏర్పాటుచేసిన స్థూపాలు ఆ స్థూపాలపై లిఖించిన పేర్లు శిధిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్న వాటిని మాత్రం పట్టించుకున్న పాపాను పోలేదు. అమరుల జ్ఞాపకాలు వారి చరిత్ర భావితరాలకు తెలవాలి అంటే ప్రస్తుతం ఉన్న స్థూపాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎంతసేపు తెలంగాణ సాయుధ పోరాటం నాటి పరిస్థితులను తమకు అనుకూలంగా ఎలా మలుచుకోవాలని దానిపైనే రాజకీయ పార్టీల ధ్యాస తప్ప ఆ చరిత్ర సంపదను కాపాడుకుందామనే సోయి మాత్రం కనబడటం లేదు. మంగళవారం నాడు జాతీయ జెండాను కలెక్టరేట్ తో పాటు అన్ని మండల కేంద్రాల్లో, జిపి లలో జాతీయ జెండా ఎగురవేశారు. ఎందుకు ఈ రోజు ఎగరేసారంటే 1948 17న నిజాం పాలన నుండి విముక్తి జరిగింది. విముక్తి కావటానికి ఎంతమంది వీరులు తమ నిండు ప్రాణాలను బలిదానం చేశారని విషయం సమాజానికి తెలియాల్సి ఉన్నది. కనీసంజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం. కనీసం మహబూబాబాద్ జిల్లాలో ఎంతమంది తెలంగాణ విముక్తి కోసం తమ



జీవితాలను త్యాగం చేశరో వారి పేర్లను బహ్య ప్రపంచానికి కలెక్టర్ నోటి ద్వారా వచ్చి ఉంటే జిల్లా ప్రజల కైనా తెలిసి ఉండేది. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం తప్ప ప్రాణాలు అర్పించిన వారి పేర్లను ప్రజలకు తెలపకపోవడం వల్ల ఎదుగుతున్న యువతకు వారి వివరాలు తెలియకుండా పోతాయి. నాడు కుటుంబ కోసమో, వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా ప్రజల కోసం నిజాం నిరంకుశ దేశ్ముఖ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా, పీడనకు వ్యతిరేకంగా, స్వేచ్ఛ కోసం పోరాడి అమరులైన వారి జీవితాలకు సంబంధించి జిల్లాల వారిగా ఒక చిన్న పుస్తకాన్ని ప్రచురించి ప్రజలకు పంపిణీ చేసి ఉంటే దానిని చదువుకొని తాము కూడా సాటి వ్యక్తులకు సమాజానికి ఉపయోగపడాలనే ఆ పుస్తకాల్లో ఉన్న నీతిని అధ్యయనం చేయడం వల్ల సమాజాన్ని మేలు జరుగుతుంది. బిజెపి విమోచన అన్న, టిఆర్ఎస్ జాతీయ సమైక్యత అన్న, కాంగ్రెస్ ప్రజాపాలనన్నా కేవలం ఓటు బ్యాంకు కోసమే తప్ప చిత్త శుద్ధి కనిపించడం లేదు అలాంటిది ఉంటే అసలు 1948 లో ఏం జరిగింది అనే విషయాలకు సంబంధించి ప్రజల ముందు ఉంచేవారు ఆ ధైర్యం చేయలేని పరిస్థితిలోనే పాలకొన్నట్టుగా కనిపిస్తున్నది. నిజాం నవాబ్ నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించడం కోసమే నెహ్రూ సైన్యాలు వచ్చి ఉంటే నిజాం నవాబును బంధించాల్సి ఉండే. జైలుకు పంపి. నిజాం ఆస్తులని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాల్సిఉండే. కానీ అది జరగలేదు నిజాం నవాబును గవర్నర్ పదవికి సముశిత స్థానం కల్పించి ఆయన ఆస్తులన్నీ ఆయన ఆధీనంలోనే ఉంచారు. నెహ్రూ సైన్యాలు ఒక విధంగా నిజాముకు అనుకూలంగానే వచ్చి సాయుధ పోరాటం చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ఉపయోగించడం గాక భారత సైన్యం చేతిలో కూడా అనేకమంది మృతి చెందారు. నిజాము నుండి విముక్తి అయిన తర్వాత పేదల ఆక్రమించుకున్న భూములు తిరిగి భూస్వాములు ఆధీనంలోకి వెళ్లాయి. అప్పటిదాకా 4000 గ్రామాలు కమ్యూనిస్టుల ఆధీనంలో ఉండగా అవి కూడా లేకుండా పోయాయి. నాడు నెహ్రూ సైన్యం వచ్చి ఉండకపోతే అప్పటికే బలహీనంగా ఉండి తెలంగాణ సాయుధ పోరాట వీరులతో ఎదురొడ్డలేని నిజాము చేతులు ఎత్తేసే పరిస్థితుల్లో ఉండే భారత్ సైన్యాలు రాకపోతే తెలంగాణ తిరుగుబాటు ప్రజల ఆధీనంలోకి పోయేది గోల్కొండ ను చుట్టుముట్టేవారు పరిస్థితిని అంచనా వేసిన నిజాం ఒక విధంగా భారత ప్రభుత్వాన్ని శరణు కోరడం వల్లనే వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 నుండి 17 నాటిక కేవలం నాలుగు రోజుల్లోనే విముక్తి జరిగింది. వాస్తవం అయితే నిజాం జైల్లో ఉండాలి అలా జరగలేదు ఇది చరిత్ర ఈ విషయాలు చెప్పడానికి పాలకులకు ధైర్యం లేదని చెప్పుకోవాలి. అందుకు కారణం ముస్లింల ఓట్లు ఎక్కడ దూరమవుతాయని భయంతోనే ఈ వెనుకడుగు వేశారనే భావన ప్రజల్లో ఉంది. ఇదే అదునుగా తెలంగాణ సాయుధ పోరుతో సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ మాత్రం చాలా చాకచక్యంగా హిందూ ముస్లిం యుద్ధంగా తీర్చిదిద్ది విమోచనగా ప్రకటించింది. అధికారికంగా కొనసా చేస్తున్నది. మిగతా పార్టీలకు కూడా ఇష్టం ఉన్నా లేకున్నా తాము కూడా చేయాల్సిన పరిస్థితి నెట్టబడ్డారు. సర్ ఇంతవరకు బాగానే ఉంది తమ నిండు ప్రాణాలు ఇచ్చిన ఆమరుల చరిత్ర జ్ఞాపకాలను కొన్నిచోట్ల స్థూపాలుగా ఏర్పాటు చేసి ఆ స్థూపాలపై అమరుల పేర్లను లెక్కించారు. కానీ ఆ స్థూపాల బాగోవులను ఎవరు పట్టించుకోకపోవడం వల్ల శిధిలావస్థకు చేరుతున్నాయి. కనీసం ఈ ప్రభుత్వమే నా ఆ జ్ఞాపకాలను భావితరాలకు అందించడం కోసం ఉన్న స్థూపాలను పదిల పరచడం. అమరుల చరిత్రను పుస్తక రూపంలోప్రచురించి వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది కాంగ్రెస్తో మిత్రులుగా ఉన్న సిపిఐ సిపిఎం పార్టీలు తెచ్చి చరిత్రను బతికించాలని వారి జ్ఞాపకాలను పదిలపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## పండ్లు పంపిణి చేసిన బీజేపీ నాయకులు



**చొప్పదండి,సెప్టెంబర్ 17 (నవభూమి):** భారత ప్రధాని నరేంద్రమోదీ 74 వ జన్మదినం సందర్భంగా రామడుగు మండలం గోపాలరావుపెట్ బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుండి గోపాలరావుపెట్ ప్రభుత్వ ఆసుపత్రిలోమంగళవారం పండ్లు పంపిణీ చేశారు. మోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో చేసుకోవాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు గ్రీష్మనియా,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,మండల ఉపాధ్యక్షులు కళ్లెం శివ,యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, ఎగుర్ల రవి,ఎగోళపు అనిల్ పాల్గొన్నారు.

## పెద్ద రేవల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గత పదేళ్ళు బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమం, పాలన పేరిట దోచుకుని దాచుకున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారం యాదయ్య గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దరేవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన జెండా ఆవిష్కరణ చేశారు. రజాకారుల హింస, ఆకృత్యాలను మించి తలపించేలా కేసిఆర్ గత ప్రభుత్వ పాలన కొనసాగిందని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఏనాడు తెలంగాణ ప్రజల ఆకాంక్షను పట్టించుకోలేదని విమర్శించారు. ఏ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ధైర్యంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా మలిచారని అధికారికంగా ఈ కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని యాదయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం



**చొప్పదండి, సెప్టెంబర్ 17 (నవభూమి):** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయం లో మంగళవారం చైర్మన్ నీరజ జాతీయ పతాకావిష్కరణ చేశారు. వైస్ చైర్మన్ విజయలక్ష్మి, తహసీల్దార్ నవీన్ కుమార్, కమిషనర్ నాగరాజు, ఎస్ఐ అనూష ,మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాయకులు గంగయ్య, సాంబయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్ర జెండా

- కురవి తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ
- ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**కురవి సెప్టెంబర్ 17 నవభూమి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కమ్యూనిస్టుల విరోచత త్యాగాలతో నాటి తెలంగాణలో వెట్టి చాకిరి, బానిస బతుకుల విముక్తి కావింపబడ్డాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం సిపిఎం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాల సందర్భంగా కురవి మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో జరిగిన సభకు మండల కార్యదర్శి మలేడి కోటయ్య అధ్యక్షతన జరిగింది. మొదట అమరవీరులకు నివాళులర్పించరు.ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన ఉద్యమంలో 4000 మంది ప్రాణాలను బలిపెట్టి 10 లక్షల ఎకరాల భూమిని పంచి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనమైన చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా రెండు మతాల మధ్య పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ముమ్మాటికీ కమ్యూనిస్టుల విరోచత పోరాటాల వలన నైజాం తోక ముడిచి, నాటి హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం కావడానికి తగ్గ పరిస్థితులు ఏర్పడ్డాయనేది, సత్యమని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు, కురవి మండల కార్యదర్శి మలేటి కోటయ్య, సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, మండల నాయకులు ఎస్.కె మల్సూర్, నల్లపు సుధాకర్, రిటైర్డ్ టీచర్ బాదే సైదులు, మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్,మాలోత్ కిషన్, కొండబత్తుల వెంకన్న, మనోహర్, చిన్నబోయిన దర్గయ్య ,కృష్ణ కట్ల కృష్ణయ్య,గంధసిరి పద్మ,మురళి, జ్యోతిబసు, మల్లమ్మ, పాల్గొన్నారు.

# ప్రపంచ సృష్టికర్తగా విశ్వకర్మ

- దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేసిన దివ్య వడ్రంగి
- మండల విశ్వబ్రాహ్మణులు





**నర్సాపూర్ నవభూమి:** జగత్తుకు సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవాన్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో స్థానిక కాళికాదేవి ఆలయంలో వైభవపీతంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగ. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవులకోసంఇంద్రప్రస్థరాజభవనాన్నినిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడు. దివ్య వడ్రంగి అని కూడా పిలువబడ్డాడు. మెకానిక్స్, ఆర్కిటెక్చర్ లలో శాస్త్రమైన స్థపత్య వేదంతో ఘనత పొందాడని ఋగ్వేదంలో ప్రస్తావించబడ్డాడు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అస్సాం, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, తమిళనాడు, కేరళ, ఒడిశా, త్రిపుర వంటి రాష్ట్రాలతోపాటు నేపాల్‌లో కూడా పండుగ జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా పారిశ్రామిక ప్రాంతం విశ్వకర్మ పూజకు ప్రసిద్ధి చెందింది.కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో, తరచుగా దుకాణాలలో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారు. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా చేతివృత్తులవారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు కూడా జరుపుకుంటారు. కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారు. రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారు. సెప్టెంబర్ 17వ తేదీ ఎంతో విశిష్టత ఉంది నిజాంకదంబ హస్తాల నుండి తెలంగాణకు విముక్తి లభించిన రోజు మన ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినం కూడా ఈరోజే విశ్వకర్మ జయంతి కూడా ఈరోజు నిజానికి విశ్వానికి ఆర్కిటెక్ విశ్వకర్మనే ఉత్తరాదిదేశాలలో కార్మిక దినోత్సవాన్ని ఈ రోజే జరుపుకో%శీ%టారు. నిజమైన కార్మిక దినోత్సవం సెప్టెంబర్ 17ననే జరుపుకోవాలని ఇట్టి విశ్వకర్మ జయంతిని ప్రభుత్వపరంగా జరపాలని విశ్వకర్మ జయంతిరోజును సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. తెలంగాణ సిద్ధించినది అంటే విశ్వకర్మ జాతికి సంబంధించిన ప్రొఫెసర్ జయశంకర్ మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి యొక్క ఆత్మ త్యాగము వలన సిద్ధించినప్పటికీ గత ప్రభుత్వం గుర్తించలేదు ప్రస్తుత ప్రభుత్వమైన విశ్వబ్రాహ్మణులను గుర్తించి రూపాయలు 2000 కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వకర్మలకు 50 సంవత్సరములు నిండినవారికి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలోఅధ్యక్షులుమనోబ్రహ్మశ్రీనివాసచారి,ఉపఅధ్యక్షులుప్రభాకరాచార్య, దశరథం చారి, పాండురంగా చారి, వీరస్వామి చారి, నర్సింలు చారి, ఈశ్వర్ చారి, కరుణాకరిచారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న మండల అధ్యక్షుడు

**బూర్గంపాడు సెప్టెంబర్ 17 నవభూమి** బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న అధ్యక్షుడు దుగ్గెంపూడి పై సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా కొనసాగుతూ ప్రజల నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేస్తూ అనేక విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అని ఆరోపించారు. ఇటీవల కాలంలో ఆయన చేసే కార్యక్రమాలు ఒంటెద్దు పోకడ తలపిస్తున్నాయని, అనేకమంది అమాయకులను మోసం చేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాడని విమర్శలు వ్యక్తమవుతున్నాయి అని అయన అన్నారు. ఇటీవల కాలంలో ఓ మహిళ నాయకురాలు పబ్లిక్ గా అతని చేసే పనులపై బహిరంగ విమర్శలు చేసినప్పటికి మండల అధ్యక్షుడు పలువురు నాయకులు కూడా ఆమె చేసిన ఆరోపణలు తిప్పికొట్టలేకపోయారు. దానితో పాటు సారపాక పలుచోట్ల ఆయన అక్రమాలకు పాల్పడుతున్నాడని అమాయకులను మోసం చేస్తూ ఇంటి స్థలాలు,

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 నవభూమి)** ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రాఘునాథ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులైన జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో ఎందరో అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రజా పాలన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, అలాగే తెలంగాణ ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలను తెలంగాణ ప్రజలందరికి లబ్ధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళు ,,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమల్ బరి పెద్దమ్మ గడ్డ గణేష్ నిమజ్జనం: లడ్డు భారీగా వేలం పాట



**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి-** చీమల దరి గ్రామంలో పెద్దమ్మ గడ్డ ప్రతిష్టించిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు భజన మండలి భక్తులచే కోలాటాల ఆటోల పోటీలకు మంగళవారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా వినాయకుని తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న లడ్డూలను వేలం వేశారు మెజార్టీ లడ్డు మల్లయ్య లక్ష పదివేలకు కొనుగోలు చేశారు రెండవ లడ్డు 25 వేలకు కొనుగోలు చేశారు మూడవ లడ్డు గ్రామానికి చెందిన మహేందర్ 20000 కు నాలుగవ లడ్డు మల్ల వీరయ్య 18 వేలకు సొంతం చేస్తున్నారు గణేష్ ఉత్సాహ కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటలో సొంతం చేసుకున్న వారికి కాలువలతో సన్మానించి లడ్డూలను అప్పగించారు ఈ కార్యక్రమంలో బంటు నవీన్ కుమార్ శివకుమార్ శ్రీ విశాల్ వెంకటేశం చంద్రశేఖర్ గోవర్ధన్ గోపాల్ సాయిబాబా వినయ్ కుమార్ సురేష్ పాల్గొన్నారు





## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం





**కాటారం,సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్బంగా మంగళవారం రోజున ఉదయం మంథని నియోజక వర్గం కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో కాటారం మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకుడు చల్లా నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి అనంతరం విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసాడు. ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 1947 ఆగస్ట్ 15 న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని కానీ అప్పటి నైజా సంస్థానంలో మాత్రం ప్రజలకు నిజాం పాలకుల నుంచీ విముక్తి లభించలేదు. అంటే తెలంగాణ ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లభించనట్లే అని అన్నారు. అప్పట్లో నిజాం సంస్థానం చాలా పెద్దది. తెలంగాణతో పాటూ మహారాష్ట్రలో 5 జిల్లాలు, కర్ణాటకలో 3 జిల్లాలు కూడా అందులో కలిసి ఉండేవి. నిజాం పాలకుల నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు నానా కష్టాలు పడ్డారు. అప్పట్లో దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే ఛాన్స్ వాటికే ఇచ్చారు. ఫలితంగా మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి 1.కాశ్మీర్ 2.జునాఘడ్ 3.హైదరాబాద్ (నైజాం) ఆ పరిస్థితుల్లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి జునాఘడ్ సంస్థానాన్ని భారత్ లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకర్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ మరణ కాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలల పాటూ తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు.



కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు అందరూ తమ ప్రాణాలు పణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అల్లరైందన్నారు. ఏం చేసైనా నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయ మని సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించింది. అంతే భారత సైన్యం నిజాం సంస్థానంలో ప్రవేశించింది. దాంతో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ కి ఏం చెయ్యాలో అర్థం కాలేదు. ఇక లొంగిపోక తప్పదని అర్థమైంది. హైదరాబాద్ రేడియో ద్వార నిజాం సంస్థానం భారత్ లో విలీనమైందని ప్రకటించాడు. 1948 సెప్టెంబర్ 17 అందుకే ఇదే రోజును తెలంగాణ ప్రజలు తెలంగాణ విమోచన (స్వాతంత్ర్య) దినోత్సవంగా జరుపు కుంటున్నారన్నారు. ఈ కార్య క్రమంలో అంకయ్య, మండల ఇంచార్జి సంపత్,పాగే రంజిత్,శ్రీశైలం, సుమన్,డోలి అర్జయ్య,ఆశయ్య,బండి రమేష్, పర్వతాలు,వేణు నాయక్,రవీందర్ రెడ్డి,మేకల సంతోష్,బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక గ్రీన్ మొబిలిటీని విద్యుదీకరించడానికి

# సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్

- **బెస్కామ్ కోసం 11 పబ్లిక్ ఈవి ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఆర్డర్ పొందినట్లు ప్రకటన**

SERVOTEC
smart power solutions

**హైదరాబాద్, 17 సెప్టెంబర్(నవభూమి ):** భారతదేశపు అతిపెద్ద ఈవి ఛార్జర్ తయారీ సంస్థ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (బెస్కం) నుండి 11 డిసి ఫాస్ట్ ఈవి ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్మించడానికి గణనీయమైన ఒప్పందాన్ని పొందింది. ఈ ఒప్పందంలో కర్నాటక అంతటా 11 ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీవో) ప్రాంగణంలో సర్వోటెక్ పబ్లిక్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవి) ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ అవస్థాపనను గణనీయంగా పెంచుతుంది, కర్నాటకలోని వివిధ ప్రాంతాలలో ఈవి యజమానులు తమ వాహనాలను ఛార్జ్ చేయడానికి మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ డైరెక్టర్ సారిక భాటియా మాట్లాడుతూ, "బెస్కామ్ కోసం ఈ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈవి సెక్టార్‌లో ప్రముఖ ప్లేయర్‌గా, ఈ చొరవ భారతదేశాన్ని ఈవి-ఆధారిత దేశంగా మార్చాలనే మా సమిష్టి లక్ష్యానికి చేరువ చేస్తుంది. మేము మా పచ్చని పాదముద్రలను సృష్టిస్తున్నాము, భారతదేశంలోని ప్రతి రాష్ట్రాన్ని మరియు ప్రతి ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటున్నాము. ఇటీవలే ఎనర్త్ తో మరియు ఇప్పుడు బెస్కం తో కలిసి ఈవి ఛార్జింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలనే మా దృఢమైన కోరిక రోజురోజుకు బలంగా పెరుగుతోంది మరియు భవిష్యత్తులో కూడా ఇతర నోడల్ ఏజెన్సీలు మరియు డిస్కమ్‌లతో సహకరించడం ద్వారా మా ఉనికిని మెరుగుపరచుకోవాలని మేము ప్లాన్ చేస్తున్నాము. మా సమర్థవంతమైన హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లు స్థిరమైన ప్రయాణ ఎంపికల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను అందిస్తూ, ఆధారపడదగిన ఈవి ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్ధారిస్తాయి. విస్తరిస్తున్న ఈవి కస్టమర్ బేస్‌కు మద్దతు ఇవ్వడానికి మరియు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్‌లను వ్యూహాత్మకంగా స్కేలింగ్ చేయడానికి ఈ ప్రాజెక్ట్ కీలకం. కలిసి, భాగస్వామ్య దృష్టి మరియు అంకితభావంతో, మేము స్థిరమైన రవాణా పరిష్కారాల ద్వారా గ్రీన్ మొబిలిటీకి సున్నితమైన పరివర్తనను నడుపుతున్నాము.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** అమరుల త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధి ఫలాలు నేడు పొందుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ సంగం అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అన్నారు. మంగళవారం పి ఆర్ ఇంజనీరింగ్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని అవిష్కరించి మాట్లాడుతూ రెండు శతాబ్దాలు పైగా బ్రిటిష్ పాలకులపై మహాత్మా గాంధి, నెహ్రూ, వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో జాతీయ నాయకులు,

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలంలో చీమలదరి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ నిమజ్జనం భారీగా ఏర్పాటు చేశారు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నవరాత్రులు పూజలు నిర్వహించారు అనంతరం సమీపంలోని చెరువులో వినాయక విగ్రహానికి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దళితులు రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**కాటారం,సెప్టెంబర్ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసారు.తదుపరి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.మాజీ ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్ తో పాటు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంరోబర్ దోమల శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కే.రాణిని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య



**వీపనగండ్ల సెప్టెంబర్ 18 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నూతన ఎస్సై కే.రాణిని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముంత మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముంత మల్లయ్య, మాట్లాడుతూ,,, వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు మహిళా ఎస్సైగా 29 సంవత్సరాల తర్వాత మొదటి సారి రావడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోకి మహిళా ఎస్సైగా రావడంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శివ,వీరబాబు, కర్నాకర్, మహేష్,క్రాంతి,శేఖర్,సాయి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు











**వీపనగండ్ల సెప్టెంబర్ 18 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయంలో మరియు పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీమతి వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై కె రాణి, ఐకెపి కార్యాలయంలో ఏ.పీ.ఎం బుచ్చన్న, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంజులా దేవి, బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో సి ఆర్ పి వెంకటేష్, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శరత్, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రియాంక, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి విక్రమ్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది, ఆయా కార్యాలయాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య, బిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రఘు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు ఈరోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాయం మాట్లాడుతూ రాచరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజు అని సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజుని పురస్కరించుకొని తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఏ సమస్య వచ్చినా నేరుగా ప్రజా భవన్ కి వచ్చి సమస్యలు తెలపవచ్చునని మధ్యవర్తిత్వం ఉండదని గుర్తించాలని తెలిపారు. ప్రజా పాలనలో సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ, నియోజకవర్గ కోర్డినేటర్ కాటిబోయినా నాగేశ్వరావు, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, రహీమ్ పాషా, సాంబ శివరావు, మానస, అది లక్ష్మి, వరలక్ష్మి, అబ్దుల్లా, పాతూరి వెంకన్న,బాబజాన్, మహబూబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవం

- బిజెపి జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 17 :** సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమేనని, విలీన దినోత్సవం, విద్రోహ దినోత్సవం కాదని బిజెపి జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు అన్నారు.ఈ సందర్భంగా బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ నూతన పార్టీ కార్యాలయం పై జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాఘవరావు మాట్లాడుతూ రెండు ప్రాంతాలను కలిపితే విలీనం అన్నారు. అలాకాకుండా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్యతో నిజాం నవాబులు లొంగిపోయారన్నారు. యుద్ధ వాతావరణం తలపించిన సైనిక చర్యతోనే దేశంలో హైదరాబాద్ సంస్థానం కలిసిందన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ విలీనం అనే ముద్దు పేరు పెట్టిందన్నారు. విలీనం అయితే సైనిక చర్య ఎందుకు జరిపారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగా ప్రజా పాలన దినోత్సవం అనే పేరు పెట్టారన్నారు. కమ్యూనిస్టుల్లో కొన్ని గ్రూపులు విద్రోహ దినోత్సవం అంటున్నార న్నారు . విద్రోహం నిజాం పాలకులకు జరిగిందా, కమ్యూనిస్టులకు జరిగిందా... ఎవరు ఎవరికి చేశారో తెలపాలన్నారు. ఎవరికి నచ్చినట్లు వారు మాట్లాడటం చరిత్రను వక్రీకరించటమేనన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాంద్ర వినోద రావు , ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, మండల కార్యదర్శి పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఆచంట నాగ స్వామి, జిల్లా నియోజకవర్గ ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామపంచాయతీ కార్యాలయంపై తెలంగాణ విమోచన దినోత్సవం

### జాతీయ జెండాన ఆవిష్కరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మదా, నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ




**వీపనగండ్ల సెప్టెంబర్18 నవభూమి–** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామలో తెలంగాణ విమోచన ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ లో జాతీయ పతాకం ఆవిష్కరణ లొ పాల్గొన్న నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పంచాయతీ కార్యదర్శి నర్మదా తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కల్వరాల గ్రామ పంచాయితీలో జాతీయ జెండా పంచాయతీ కార్యదర్శి నర్మదా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్స్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయకుని ఏర్పాటు

**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి–** పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్య నియంత్రణ కోసం బాల్ రెడ్డి గూడెం గ్రామస్తులు మట్టి వినాయకుని ప్రతిష్టించి 12 రోజులపాటు ప్రత్యేక పూజలు నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు చేస్తూ మండలంలోని ఆదర్శంగా నిలిచారు మోమిన్ పేట మండలం బాల్ రెడ్డి గూడెం గ్రామంలో మట్టి వినాయక విగ్రహం ప్రతిష్టించడం ఇదే మొదటిసారి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసికట్టుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం భాజా భజంత్రీలతో భజన కీర్తనలతో కోలాటాల ఆట పోటీలతో ఊరేగింపు నిర్వహించి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు





# అబ్లాపూర్‌లో వినాయక మండపం వద్ద అన్నదానం





**పాపన్నపేట సెప్టెంబర్17:నవభూమి:** పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ లో ఫ్రెండ్స్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మంగళవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేరూరి వేణు గోపాల్ గౌడ్, కేరూరి స్వాతి, కేరూరి విజయలక్ష్మి, నీకిలాపూడి ఉదయ్ కిరణ్, నీకిలాపూడి రేణుక, బుర్ర శ్రీధర్ గౌడ్, బుర్ర లావణ్య, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్రెండ్స్ గణేష్ మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం అద్భుతంగా ఉందని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రతిరోజు విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భక్తిని చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఫ్రెండ్స్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

**పాపన్నపేట సెప్టెంబర్17:నవభూమి:** మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం వినాయక భక్తులకు శేగ్గారి రవీందర్ గౌడ్, శేగ్గారి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరున్ని ప్రార్థించి పూజలు చేస్తే సకల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర గణేష్ మండలి అధ్యక్షుడు శేగ్గారి విఘ్నేష్ గౌడ్, రిషిత్ గౌడ్, ప్రణయ్ గౌడ్, శ్రీ వర్షిణి, అనుశ్రీ, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో అనంతకోటి వత్తులతో దీపారాధన



**కాటారం,సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని నల్లగుంట మీనాజీపేట గ్రామంలో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో చతుర్దశి సంధర్భంగా గ్రామస్తులు,చుట్టూ ప్రక్కల మండలాల వాండ్లు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతకోటి వత్తులతో దీపారాధన చేసారు. అనంతరం దేవాలయ కమిటీ వారు అన్నప్రసాద వితరణ చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులు,మహిళలు దేవాలయ పూజారి వంగల నరహరికి,శ్రీ రంగనాయక స్వామి దేవాలయ చైర్మన్ మోత్కూరి రవి కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి





**కురవి సెప్టెంబర్ 17 నవభూమి:** చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు వలకు చిక్కుకొని ఎల్లబోయిన ఉపేందర్ (39) మృతి చెందిన ఘటన మండలంలోని రాజోలు గ్రామంలో సంభవించింది. ఆయన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ వివరాలు వెల్లడించారు. రాజులు గ్రామ ఊరి చివరలో ఉన్న ఓ చెరువులో ఉపేందర్ చేపల వేటకు వెళ్లారని ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో చేపల వేట కొరకు పెట్టిన వల కాళ్ళకు చిక్కుకొని మృతి చెందినట్లు తెలిపారు ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆపదలో ఆపన్న హస్తం పాయం సుధాకర్



**గుండాల సెప్టెంబర్ 17 నవభూమి:** గుండాల మండల కేంద్రంలోని ఏపీఆర్ దగ్గర మటన్ లంక గ్రామానికి చెందిన కల్తి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గత నెలలో అత్తగారింటికి వెళ్తున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో ఒక బాలుడు మృతి చెందిన సంగతి విధితమే. కుటుంబ సభ్యులు త్రీవ గాయాలతో హాస్పటల్లో వైద్యం అందించుకొని ఇంటికి తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. దీనితో గుండాల గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం జరపాలి





**నర్సాపూర్ నవభూమి:** తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవంను నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసింది. ఈ సందర్భంగా కొల్చారం మండలం వ్యాప్తంగా ప్రభుత్వకార్యలయలలో, జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇందులో భాగంగా కొల్చారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద, చైర్మన్ నాగూర్ మనోహర్, కిష్టాపూర్ పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ నాగులగారి మల్లేశ్ గౌడ్, పంచాయతి కార్యాలయం వద్ద కార్యదర్శి అంజయ్య జెండాను ఎగరవేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం వలన ప్రభుత్వం ప్రకటించిన పలు పథకాలను అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో, గణనాథునికి ఘనంగా వీడ్కోలు

**నర్సాపూర్ నవభూమి:** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక శోభ యాత్ర రంగురంగుల దీపాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు మండల కేంద్రంలోని కొల్చారం లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చత్రపతి యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గణనాథుని పరమశివుని ముందర ఏర్పాటు చేసిన డెకరేషన్తో మంగళవారం నాడు ప్రధాన వీధుల మీదుగా ఆటపాటలతో డోలు చొప్పులతో శోభా యాత్రకు తరలించారు. గణపతి బప్పామోరియా, జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై అంటూ నినాదాలతో గణపయ్యనుగంగమ్మఒడికిసాగనంపారు. నిమజ్జన శోభాయాత్ర కనుల పండువగా సాగింది. బ్యాండు మేళాల మధ్య యువత, చిన్నారులు నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జశ్వంత్, దీక్షిత్ గౌడ్ ,సాకేత్, విక్కీ, సాయి రెడ్డి, శ్రీధర్, సాయికుమార్, సంజయ్ గౌడ్, పెట్టారి సాయికుమార్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## భారత ప్రధాని నరేంద్ర మోది జన్మదిన వేడుకలు





**కాటారం,సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** మంథని నియోజక వర్గం కాటారం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 74 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కాటారం మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం అరటి పండ్లు పంపిణి చేసారు. నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని భారతదేశాన్ని అగ్ర దేశంగా మార్చే శక్తి ఆ భగవంతుడు ప్రసాదించాలని బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, అంకయ్య, మండల ఇంచార్జి సంపత్,పాగే రంజిత్, శ్రీశైలం, సుమన్,డోలి అర్జయ్య,ఆశయ్య,బండి రమేష్, పర్వతాలు,వేణు నాయక్,రవీందర్ రెడ్డి,మేకల సంతోష్,బూత్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక దన్యవాదాలు

### ధూమ్ దామ్ కార్యక్రమాలు నిర్వహించిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉద్యమ నాయకులు

**జన్నారం, నవభూమి :-** గల్ఫ్ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీఓ ను విడుదల చేసిన సారాంశంలో బాగంగా గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రెషియా 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు వర్తింపు గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం కోసం అడ్వయిజరీ కమిటీ ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఉత్తర్వుల జారీతో గల్ఫ్ కార్మికులు వారి కుటుంబలలో ఓకే సారి పండగా వాతావరణం నెలకొందని ఇది పార్టీల ప్రభుత్వము కాదు ప్రజా ప్రభుత్వము అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికీ గల్ఫ్ కార్మికుల సంక్షేమం పైనా ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని కొనియాడారు. అలాగే గల్ఫ్ కార్మికుల మృతుల ఎక్స్ గ్రేసియ అనేది 2023 డిసెంబర్ 7 నుండి కాకుండా తెలంగాన ఆవిర్భావం అయినా అప్పటినుండీ అమలు చేసేలా చొరవ చూపాలని ప్రజా ప్రభుత్వాన్ని గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, గౌరవ అధ్యక్షులు సేపురి గోపాల్, రాష్ట్ర ఇంచార్జ్ ఎరుకల రాజు గౌడ్, ఉపాధ్యక్షులు పురంశెట్టి నగేష్, కన్వీనర్ సంద సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ అమరగొండ తిరుపతి, ప్రధానకార్యదర్శి పెరుగు మల్లికార్జున్, ప్రధాన సలహాదారులు మగ్గిడి తిరుపతి, కోశాధికారి అమరగొండ మల్లేష్, కార్యదర్శులు %వీణ% హస్సన్, జునుగూరి నాగరాజు కోరారు. ప్రభుత్వము చేస్తున్నా ఇలాంటి యెన్నో మంచీ కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలియజేశారు.



## కాటారంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు






**కాటారం,సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గణేష్ నగర్ లో వంగళ జనార్దన్ ఇంటి వద్ద మంగళవారం రోజున మండల విశ్వ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందట విశ్వకర్మ జెండా ఆవిష్కరణ చేసి,విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం భాద్రపద మాసం శుక్ల పక్ష చతుర్దశి నాడు జరుపుకుంటారు.ఈ రోజున విశ్వకర్మ భగవానుడిని పూజించడం ఆనవాయితి గా వస్తోంది.విశ్వకర్మ భగవానుడు సృష్టికర్త అని భక్తులు నమ్ముతారు.ఆయనే స్వర్గం,భూమి, పాతాళం, దేవతలు, మానవులు, జంతువులు, మొక్కలు మొదలైన అన్నింటినీ సృష్టించారని చెబుతారు. అందుకే దేవతలంతా సృష్టి కర్తగా పిలుస్తారు.ప్రతి సంవత్సరం విశ్వకర్మ జయంతిని భాద్రపద మాసంలో జరుపుకుంటారు.ఈ పండగ విశ్వ బ్రహ్మణులకు ఎంతో ప్రత్యేకమనైది.ఈ రోజు భక్తులంతా స్వామివారిని పూజించి ఉపవాసాలు పాటిస్తారు.ఈ కార్యక్రమంలో వంగల జనార్దన్ చారి,కట్ట కోటేశ్వర చారి,చోలేటి బ్రహ్మచారి, విశ్వనాథ రమేష్ చారి, వంగళ రమేష్ చారి, వంగల శ్రీనివాస్ చారి, వంగల దేవేందర్ చారి, గౌరోజు విష్ణు చారి,కాగితపు సత్యనారాయణ చారి,కొర్లకుంట శ్రీనివాస్ చారి,ఏకాంబురం,అశోక్ చారి,అందె బాస్కరచారి,గంధం రాజు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకున్న

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నగారి ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ నవభూమి:** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అలవడినపుడే పరమాత్ముని చేరుకోగలరని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వివరించారు. మంగళవారం నాడు స్వామిని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నగారి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, కుక్కునూరు మాజీ సర్పంచ్ తలారి మల్లేశం. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాలు తో పాటు ఘనంగా షాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామశాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, , తుక్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, కంసాన్ పల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్. కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్. రాజు. ఎన్ఎస్ యుఐ నాయకులు ఆలి నవీన్ వార్డ్ మెంబర్ యాదగిరి శ్రీనివాస్ అల్లి చందు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామివారి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ఘనంగా టేకులపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి–** నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగించిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవడం ప్రతి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంత ప్రజలందరూ విమోచన దినోత్సవం ఇదే ఆనవాయితీగా తెలంగాణ విమోచన దినోత్సవం టేకులపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలని నిర్ణయం తీసుకున్నందున ప్రతి గ్రామంలో మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో విమోచన దినోత్సవం జరుపుకుంటున్నారు ఈ కార్యక్రమంలో కరోబార్ పరుశురాం గౌడ్ మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి మాజీ ఎంపిటిసి భాస్కర్ మన్మోహన్ గౌడ్ మహేందర్ మాజీ సర్పంచ్ పరమయ్య అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ జెండా ఆవిష్కరణ



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం వచ్చినా.. హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం నవాబు నిరంకుశ పాలన,రజాకర్ల ఆకృత్యాలకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వారిని ఎదురించి తెలంగాణ సాయుధ పోరాటం సాగింది. ఈ పోరాటంలో భూస్వాములు, పెత్తందారుల నుంచి భూమిని తీసుకొని పేదలకు పంచారు కమ్యూనిస్టులు. అయితే 1948 సెప్టెంబరు 17న నిజాం ప్రభువు భారత సైన్యానికి లొంగిపోయారు. ఆ రోజునే తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తున్నారు అని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, తాజా మాజీ సర్పంఛ్ గద్దె రాంరెడ్డి ,బీసీ సెల్ అధ్యక్షులు బొయిరి లక్ష్మణ్ , %బాఎ% సెల్ అధ్యక్షులు కందుల రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజమ్ సమ్మయ్య,ముంజాం శ్రావణ్,అన్నమొల్ల అశోక్,మంచాల మహేష్,గోన లింగస్వామి,రైతు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి,కోడిపే సమ్మయ్య,సత్తిరెడ్డి,నాయక్ పోడ్ అధ్యక్షులు మార్నేని లచ్చన్న,యూత్ జనరల్ సెక్రటరీ అర్కల రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుండాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**గుండాల సెప్టెంబర్ 17 నవభూమి:** గుండాల మండలం లో సెప్టెంబర్17ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలకు వివరించారు. గుండాల తహసీల్దార్ కార్యాలయంలో ఇమ్మనియేలు, గుండాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిడిఓ సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

# ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నర్సాపూర్ నవభూమి:** గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో అంసాని పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ మృతి చెందింది విధితమే కాగా మంగళవారం నాడు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు 1999.పదవ తరగతి బ్యాచ్ క్లాస్ మెంట్స్ 18500/- ఆర్థిక సాయం అందజేశారు. దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని మృతుని భార్య కు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో దన్ రాజ్, సుగందర్, తదితరులు ఉన్నారు.

# విశ్వకర్మజయంతి మహోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలు నిర్వహించారు, మొదటగా భీమారం మండల అధ్యక్షుడు గర్రెపల్లి సత్యనారాయణ విశ్వకర్మ భగవానునికి బ్రహ్మ శ్రీ నూతి మధు శర్మ అర్చకుల ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విశ్వకర్మ పతాకావిష్కరణ చేశారు. పూజ కార్యక్రమం అనంతరం అన్నప్రసాద సామూహిక భోజనం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు , గౌరవ అధ్యక్షులు మేరడగోండ మురళి, యూత్ అధ్యక్షుడు పూసాల రుద్ర శర్మ, పూసాల శ్యాం సుందర్,పూసాల రాజు, చెన్నోజు మనోహర్, నాంపెల్లి రమేష్ చారి, దేవరకొండ మల్లికార్జున్, భీమారం మండల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు .

# లడ్డును రూ.10 వేలకు దక్కించుకున్న వైష్ణవి చరణ్

**నర్సాపూర్ నవభూమి:** నవరాత్రులు పూజలందుకొని భక్తుల ప్రసాద వితరణ కోసం సిద్ధమైన లడ్డును అర్రాజ్ లో 10 వేలకు సంగారెడ్డి వాస్తవ్యులు వైష్ణవి చరణ్ దంపతులు దక్కించుకున్నారు. మండల కేంద్రంలోని కొల్చారంలో చత్రపతి యువజన సంఘం గణేష్ లడ్డును మంగళవారం నాడు మండపం వద్ద వేలంపాట నిర్వహించగా 10 వేల రూపాయలకు వైష్ణవి చరణ్ దంపతులు కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జశ్వంత్, దీక్షిత్ గౌడ్ ,సాకేత్, విక్కీ, సాయి రెడ్డి, శ్రీధర్, సాయికుమార్, సంజయ్ గౌడ్, పెట్టారి సాయికుమార్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, జూలకంటి నాగేందర్, గంగసాని రాజిరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 17( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం సందర్భంగా భీమారం మండల కేంద్రం లో జాతీయ జెండా ఎగురవేసి అందరికి స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల్ రెడ్డి గూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి ప్రత్యేక పూజలు



**వికారాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి** మండల పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భారీ వినాయక విగ్రహాన్ని ప్రత్యక్షించారు 14 రోజులు ప్రత్యేక పూజలు చేసి గురువారం నిమజ్జనం చేస్తారని వారు అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి ఇతర విగ్రహాల కంటే భిన్నంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నిత్య పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు 14 రోజుల అనంతరం భారీ వినాయక విగ్రహానికి నిమజ్జనం చేస్తారని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు

# ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో వ్యక్తికి జరిమానా

**కొత్తగూడెం లీగల్ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ వాదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కూలిలైన్ కు చెందిన ఎమ్. డి. షామా ను కొత్తగూడెం గాండ్ల రాజ%శీ% బస్తికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేయగా, అతని తల్లిదండ్రులను అడగగా డెలివరీ అయిన తర్వాత మాట్లాడదామని చెప్పారని, తాను డెలివరీ అయిన తర్వాత కుమారుడు కలిగాక వెళ్లి అడగగా నాకు ఇలాంటి సంబంధం లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ దిక్కున చోట చెప్పుకోండి అని తెలుపగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి 2012 ఏప్రిల్ 5న ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జారే బిక్షమయ్య కేసు నమోదు చేసుకోగా, ..